TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **14.09.2013**, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని చంద్రం భవన్‌లో **"హైద్రాబాద్ తెలంగాణ గుండెకాయ"** అనే అంశంపై 87వ చర్చా కార్యక్రమం జరిగింది. ఈ చర్చా కార్యక్రమంలో ఖాలిద రసూల్ ఖాన్, స్టేట్ ప్రెసిడెంట్, ఆల్ ఇండియా ముస్లిం సంఘం, డా॥ సయ్యద్ ఇస్లాముద్దీన్ ముజాహిద్, అసోసియేట్ ప్రొఫెసర్, పాలిటిక్‌ఓస, ఉర్దూ ఆర్ట్స్ ఈవెనింగ్ కాలేజ్, మౌలానా సయ్యద్ హమీద్ హుస్సేన్ షుతారీ, సనాఉల్లాఖాన్, స్టేట్ సెక్రటరీ, టిపిఎఫ్, మునీరుద్దీన్ ముజాహిద్, కన్వీనర్, ఎస్‌సి, ఎస్‌టి బిసి, ముస్లిం ఫ్రంట్, ఖాజా మొయినుద్దీన్, సెక్రటరీ, మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, సయ్యద్ ఇనామ్ ఉర్ రహ్మాన్, డిప్యూటీ జనరల్ మేనేజర్, డిజీ కేబుల్....తదితరులు వక్తలుగా మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దశకు వచ్చిన ప్రతిసారీ, రాజకీయ ప్రక్రియ మొదలవగానే సీమాంధ్ర పెట్టుబడిదారులు హైద్రాబాద్‌ను మేం అభివృద్ధి చేశఅం అనే మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. హైద్రాబాద్ తెలంగాణలో భాగమని ప్రపంచమంతా తెలిసిన విషయం. కానీ కేవలం తెలంగాణ ప్రాంతాన్ని ఒక వ్యాపార సామ్రాజ్యంగా చూసే ఆంధ్రులకు మాత్రమే ఇది వాళ్ళదిగా కన్పిస్తుంది. కారణం ఇక్కడి నిజాం ప్రభుత్వం అధీనంలో ఉన్న భూములను కబ్జా చేసిన సీమాంధ్ర పెట్టుబడిదారులు కనుక వాళ్ళకు మాత్రమే అలా కనిపిస్తుంది. ఈ పట్టణంలో ఈరోజు ఉన్న ఏ వసతులు కూడా సీమాంధ్రులు నిర్మించినవి కావు. ఇవన్నీ ఈ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పూర్వం నిజాం పరిపాలనలో అభివృద్ధి చెందిన, అతి ఎక్కువ ధనవంతమైన, సుందరమైన నగరం, ప్రశాంత నగరం మా హైద్రాబాద్, హైద్రాబాదంటే భాగమతి. హైదరాలీతో వివాహమైన తర్వాత హైదర్‌సాబేగంగా పేరు మార్చుకున్న తర్వాత భాగ్యనగరం హైద్రాబాద్ అయ్యింది. ఇది తెలంగాణ ఆడబిడ్డ భాగమతీ పేరుతో వెలసిన భాగ్యనగరం హైద్రాబాద్ అయ్యింది. ఈ హైద్రాబాద్ గంగా జమున యొక్క తహజీబ్ అని వక్తలు పేర్కొన్నారు.

అసఫ్ జారీలు హైదరాబాద్ నగరాన్నే రాజధానిగా మార్చుకొని 1724 నుండి 1948 దాకా పరిపాలన సాగించారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందే నాటికే హైద్రాబాద్ హైద్రాబాద్ నగరంలో దేశంలో 5వ పెద్ద నగరంగా అభివృద్ధి చెంది ఉన్నది. ఈ నగరాన్ని పోషించడానికి నీళ్ళు, ఇతర వనరులు సమకూర్చినవారో, ఎవరి చెమట, రక్తం కరిగించి నిర్మించారో వారికే చెందుతుంది. ఈ నగరంతో భౌగోళికంగా, చారిత్రకంగా, సాంస్కృతికంగా సంబంధం కలిగిన ప్రాంతం. 500 ఏళ్ళు తెలంగాణ ప్రాంతానికి రాజధానిగా మేధో సాంస్కృతిక కేంద్రంగా భాసిల్లిన హైద్రాబాద్ నగరం 50 ఏండ్లు నగరంలో అడ్డా బిఠాయించిన వలసవాదుల ఆధిపత్యంలో చరిత్ర సమసిపోతుందా? మీరు చరిత్రను మార్చే పనులు పెట్టుకొని హైద్రాబాద్‌ను మేం అభివృద్ధి చేశాం అంటే? మీరు అభివృద్ధి చెందడానికే తప్ప హైద్రాబాద్ అభివృద్ధి జరగలేదు. అంతేకాక మీరు పెట్టిన మీ పరిశ్రమలవల్ల తెలంగాణ జిల్లాల వ్యవసాయ భూములను కాలుష్యం చేశారు. తెలంగాణ భూములను కబ్జా చేశారు తప్ప హైద్రాబాద్‌కు మీరు చేసిందేమీ లేదు. మద్రాస్‌లో భాగంగా ఉండి విడిపోయిన సీమాంధ్రులు ఆరోజు మద్రాస్‌ను మేము అభివృద్ధి చేశామని, ఈరోజు హైద్రాబాద్ గురించి మాట్లాడుతున్న మాటలే మాట్లాడితే, ఆరోజు రాజాజీగారు ఆగ్రహంతో వెంటనే మద్రాస్ వదిలి వెళ్ళమని ఆదేశించారు. ఆతర్వాత హైద్రాబాద్‌మీద కన్నేసి ఆంధ్రప్రదేశ్‌ను ఎన్నో ఒప్పందాల ఏర్పాటు చేసుకుని, వాటినన్నింటినీ ఉల్లంఘన గురిచేసి తెలంఘాణను దోపిడీ చేసి వేలాదిమంది ప్రాణాలను బలిగొని, ఇప్పుడు తెలంగాణ గుండెను వాళ్ళకు కాకుండా చేసే ఈ ప్రయత్నాన్ని మానుకోవాలి. అని వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా హైద్రాబాద్‌ను

TELANGANA RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

ఉమ్మడి రాజధానిగా 10 సం॥లు ఉంచడాన్ని తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. దాన్ని కేంద్రానికి తెలిసేలా ఉద్యమం చెయ్యాలి. కేంద్రపాలిత ప్రాంతంగా ఏ కోణంలోనూ ఒప్పుకోవద్దని డిమాండ్ చేశారు. అద్భుతమైన గొలుసు చెఱువులతో, అద్భుతమైన చారిత్రక కట్టడాలతో సంస్కృతిక  సంపదలో అనేక దేశాల, రాష్ట్రాల ప్రజలు కలిసి సహజీవనం చేస్తున్న హైద్రాబాద్‌లో ప్రజల సంస్కృతిని, ప్రాంతాన్ని ఈ సీమాంధ్ర పెటుటబడిదారీ ప్రభుత్వం విధ్వంసం చేసింది. ఇది విధ్వంసమేతప్ప అభివృద్ధి కాదు అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రొ॥ హరనాథ్, కొమ్మిడి నర్సింహారెడ్డి, దినేష్ కుమార్, టిఆర్‌సి ఛైర్మన్ ఎమ్. వేదకుమార్, పూజారి నర్సింగరావు, డిపి రెడ్డి, నరేందర్ పద్మశాలి, తదితరులు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**
**కోఆర్డినేటర్**